REGD. NO. A. 40

19-3-54 శుక్రవారం

ESTD: 1930
# జమీన్ రైతు
THE ZAMIN RYOT. NELLORE.
2 అణాలు

| సంపుటి 26 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 12 |
|---|---|---|

## అమరజీవికి భక్త్యంజలి

ఆంధ్రరాష్ట్ర స్థాపనకు ఆత్మార్పణ గావించిన 'అమరజీవి' శ్రీ పొట్టి శ్రీరాములుగారికి, వారి జయంతి సందర్భంలో, 17 తేది యావదాంధ్ర ప్రజానీకం భక్త్యంజలి ఘటించింది. జాతిపిత మహాత్మునికి భారతప్రభుత్వం చూపిన గౌరవాన్నే, ఆంధ్రప్రభుత్వం 17 తేది శెలవు ప్రకటించడంద్వారా రాష్ట్రపితపట్ల చూపింది. త్యాగమూర్తి శ్రీరాములుగారికి 'జమీన్ రైతు' నమోవాకము లర్పిస్తున్నది.

# ఏ ఆర్థికమంత్రి వచ్చినా రైతునెత్తిన చేయిపెట్టేవాడే
# సంఘంలో పన్నులు భరించగలిగేది ఒక్క రైతువర్గమేనా?

వచ్చినప్పటినుంచీ ప్రభుత్వానికి ఆర్థికమంత్రి నిర్వాహకంగారు రైతులపై మూడు విధాలపన్ను వేయటం నిశ్చయించారు. అదేం దురదృష్టమో గాని. సంఘంలో పన్ను భరించగలవాడు రైతు తప్ప మరొకడు కనబడడు యీ ఆర్థికమంత్రులకు. రైతుల కష్టసుఖాలు తెలియని వారివల్లనే యీ బాధ వుంటుంది కట్టి, ఎప్పుడూ రైతునెత్తిన చెయ్యిబెట్టడమే జరుగుతున్నది. మద్రాసు మాజీప్రధాని రామస్వామి రెడ్డియారుగారు ప్రభుత్వం రైతును ఏవిధంగా దోపిడిచేస్తుందీ, రాజాజీ కొత్త పన్నులు వేయుటకు సంకల్పించిన సందర్భంలో వివరించారు. రైతు యిప్పటికే దాదాపు 17 పన్నులు భరిస్తున్నాడని ఆయన లెక్కవేశారు. ప్రభుత్వ యంత్రాంగంలో వున్న యీ రైతు వ్యతిరేకత, ఎంత ప్రయత్నించినా, సంస్కరించుటకు సాధ్యపడలేదన్నారు.


### ఆంధ్ర భావతరంగాలు
★
[మా రాజకీయపరిశీలకుడు]

నీటితీరువ హెచ్చించుటకు, అభివృద్ధి పన్ను విధించుటకు, వ్యాపార పంటలపై పన్ను అధికం చేయుటకు నిర్వాహకంగారు కమిట్టారు. వ్యాపారపంటలు లాభదాయకమైనవని బయటకు కనిపించినా, యీనాడు అవి వున్న స్థితిజూస్తే, అధికంగా పన్ను విధించడం గాదు, వాటికి ప్రభుత్వం సహాయాలు యివ్వవలసివస్తుంది. చెరకు, పొగాకు, పసుపు వగైరాలన్నీ మార్కెట్ లేక దుస్థితిలోవున్నవి. ఇక నీటితీరువ హెచ్చింపు, కట్టినప్రాజెక్టుల క్రింద వచ్చినతర్వాతకూడా విధించడం అన్యాయంగా వుంటుంది. దీనివల్ల చిన్నరైతులకు సాధ్యంకాని బరువు కాగలదు. క్రొత్త నీటివసతుల క్రింద లాభపడ్డవారిపై అభివృద్ధిపన్ను విధించడం న్యాయంగా వున్నా, ఎన్నో సంవత్సరాలు పంటలులేక నశించివున్న రైతు, క్రొత్త—వచ్చిన సదుపాయాన్ని వినియోగించుకొనుటకు కావలసిన ధనం సంపాదించుకోలేని స్థితిలో, యీ అదనపు పన్నులు భరించలేడని మా అభిప్రాయం. క్రొత్తప్రాజెక్టులక్రింద, వాటి నీటివసతిని వుపయోగించుకోలేని పరిస్థితుల్లో వున్న [illegible] క్రొత్తపన్ను [illegible] గురికాగలరు.

అందువల్ల బడ్జెట్ లోటు పూడ్చుకొనుటకు వేరుమార్గాలను అన్వేషించవలెను, రైతులపై పన్నువిధింపు సంకల్పం విరమించుకోవలెనని కోరుచున్నాము. ★

మునిసిపాలిటీలను సర్వస్వతంత్ర పరిపాలనా సంస్థలుగా రూపొందించాలని, ద్వంద్వపద్ధతికి స్వస్తిచెప్పాలని 14 వ తేదీ కర్నూలులో జరిగిన ఆంధ్రరాష్ట్ర పురపాలక సంఘాధ్యక్షుల సమావేశంలో తీర్మానించబడింది. ఈ సభలో పాల్గొన్న మంత్రులు నిర్వాహకం, తిమ్మారెడ్డి గారలుకూడా దీనికి అనుకూలతను ప్రదర్శించారు.

స్థానికసంస్థలు నేడు నిరుపయోగకరంగా వున్నాయి. తగిన ఆర్థికవనరులు లేవు. ప్రజలను ప్రత్యక్షముగా భరించి, వారికి జవాబు చెప్పవలసిన చేర్మన్లు గాని, కౌన్సిలర్లు గాని, మున్సిపాలిటీ నిర్వహించవలసిన కార్యకలాపాలు నిర్ణయించే తగినంత అధికారాలులేవు. ఈ నిస్సహాయ స్థితిలో యీసంస్థలు — ఏకొన్నో వినహాయిస్తే — ప్రభుత్వాధికార్ల, ప్రజాప్రతినిధుల నిర్వ సంఘర్షణలలో కాలం వెళ్ళబుచ్చుతున్నవి.



పంచవర్షప్రణాళికక్రింద కోయంబత్తూరుజిల్లాలో నిర్మాణమయిన లోయర్ భవాని ప్రాజెక్టు దీనివల్ల 2,07,000 ఎకరాలు సాగుకాగలదు.

## ఎక్స్చంజా డిపౌండుకు కొందరు కాంగ్రెస్‌సభ్యులే ముఖంతప్పిస్తారా?

కమీషనరు వుండవలసిందేగాని, అతను కౌన్సిల్ ఆదేశాలను నిరపాలించేవిధంగా వుండాలె. అట్లాగే హెల్తు, యింజనీరింగుశాఖలుకూడా కౌన్సిలుకు బాధ్యులుగా వుండాలేగాని, ప్రభుత్వానికి గాదు. మునిసిపాలిటీలో ఏదైనా లోటుపాట్లుంటే వాటిని ప్రభుత్వదృష్టికి తెచ్చే అధికారం వీరికివుండవచ్చు. అట్లాకాకుండా, యీ విధంగానే ద్వంద్వపరిపాలన సాగేటంటే, అక్షరంగా వీటిని రద్దుపరచడం వుత్తమంగా వుంటుంది. ఇకిగాక వీటిఆదాయం పెంచుకొనుటకు తగిన అధికారాలుకూడా అవసరంగా వుంటుంది. లేకుంటే స్థానికశాఖామంత్రి దయాదాక్షిణ్యాలమీద ఆధారపడవలసిన దుఃస్థితిలో పడవలసివస్తుంది. ముఠాతత్వాలు మూడుకొని వున్న నేడు 'తప' అనుకున్న పుడే పనియం జరుగుతుంది గాని, లేకుంటే జరుగదు.

చేర్మన్ల మహాసభలో గావించిన యీ తీర్మానాలను ప్రభుత్వం పరిశీలించి, రత్నసభాపతి మొదలియార్ సూచనలవిధంగా గాక, చట్టాన్ని సవరించుటకు పూనుకోవాలని కోరుచున్నాము.

★

పురపాలక సంఘాధ్యక్షుల సమావేశంలో మున్సిపాలిటీన్లా ఆర్థికమంత్రి నిర్వాహకంగారు సరదాలలాంటి మాటలన్నారు.

"... ఏమిచేస్తే ఏమిజరుగుతుందోనని ప్రభుత్వం తెలుసుకోదు. ఒకేసారి శైలీల నిరూపలకు వుత్తర్వుజివ్వడం యిటుకటి పనే. అయితే అటువంటి సాహసవు పనులు వాటంతటవి సమర్థనీయంగా వుండాలె దానికి సంబంధించినవారు దాన్ని ప్రశంసించాలి"

ఇదీ వారి మహోపన్యాసం. నిర్వాహకంగారు చెప్పింది అక్షరాల యదార్థం. నేడు ఆంధ్రమంత్రివర్గం కాంగ్రెసువారంతా. ప్రజాభిమానంతో గాక కేవలం సాహసంతోనే ప్రతికార్యాన్ని చేస్తున్నారు. రాజధాని స్థాపనలో, హైకోర్టు విషయంలో, చివరకు తిరుపతిలో విశ్వవిద్యాలయాన్ని స్థాపించడంలో మంత్రులకు సాహసాలెన్ని. మరి ఎలలమా తొందరపడలేదు. ఈ సాహసాన్ని ప్రజలెవ్వరు దింకో, తల్లక్రిందులైనా, దానినుండి బయటపడుటకుకూడా మీరు సాహసాన్నే ప్రదర్శి

● కొరక 8 వ పేజీలో

## పెండ్లిరోజు మరవకురాదు
★ ★ ★ ★

ఎన్నాళ్ళు గడచినా పెండ్లి జరిగినదినం - అనాటి ఉత్సాహం - అనాటి అలంకారం మరవకురాదు — అదంతా తర్వాత జ్ఞాపకానికొచ్చినపుడల్లా ఒక కలలాగు వుంటుంది. ఆ తలంపు ఎప్పటికైనా తియ్యగా వుండాలంటే – అన్నిటికన్న అనాటి అలంకరణే ముఖ్యము

. . . దానికే మా అంగడికి రాండి . . .

రాయపరవు శంకరయ్య & సన్సు
నగల వ్యాపారం
ట్రంకురోడ్డు — నెల్లూరు

# పర్యాలోకనం

(3 వ పేజీ తరువాయి)

ఎన్నికలు జరిపి చెయ్యటం లేదా? కరాచీ రాజకీయ వర్గాలు - తూర్పు బెంగాలు ఎన్నికల ఫలితాలు మాస్లింలీగుకు ఘోరపరాజయాన్ని కాని దాని పర్యవసానాన్ని సూచిస్తున్నవని యునైటెడ్ ఫ్రంటు ఎన్నికలవాదం పాకిస్తాన్ - వ్యతిరేకమూ కాదు. కాబట్టి ఈ ఎన్నికల రాజకీయ ప్రాముఖ్యాన్ని అంచనా వేయడం సాహసంగా వుంటుంది. ఇది ఎలక్షను కాదు. విప్లవమే మొనవిస్తున్నది. రక్తపాతంతో ప్రమేయం లేకుండా బాలెట్ ద్వారా ప్రజాతంత్ర విప్లవం సాధించవచ్చునని రుజువైంది. ఈ ఎన్నికలు కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని దెబ్బ తీసినవని చెప్పవచ్చు.

★

## ఇండో చైనాయుద్ధం

దూరప్రాచ్య సమస్యల పరిష్కారం ఏప్రిల్ 26 తేది జరుపుటకు ఉద్దేశింపబడిన జెనీవా సమావేశ కాలం సమీపించే కొద్దీ ఇండో చైనా లో యుద్ధం విస్తృతరూపం దాలుస్తున్నది. ఇటు ఫ్రెంచివారుగాని, అటు వియత్‌మిన్‌లుగాని సమాలోచనల ద్వారా శాంతియుత పరిష్కారంపై ఆధారపడకుండా యుద్ధాన్ని విస్తృతపరచి జెనీవా సమావేశ ప్రతినిధులముందు తమ తమ సైనిక బలాలను ప్రదర్శించి తమ వాదాలకు బలం చేకూర్చుకోదలచినట్లు కన్పిస్తున్నది. ఇండో చైనా యుద్ధంలో అమెరికా ప్రమేయం కల్పించుకొని తమ సైనికాధికారులను, సాంకేతిక నిపుణులను, ఆయుధ సామగ్రిని పంపింది. అమెరికా నేరుగా యుద్ధాన్ని కొనసాగించాలనికూడా అమెరికా మిలిటరీవర్గాలు కోరుతున్నారు. ఇందువల్ల చైనాకూడా యుద్ధంలో పాల్గొనే అవకాశాలు లేకపోలేదు. ఇండో చైనా మరో కొరియా అయ్యే ప్రమాదం కద్దు. నెహ్రూ విజ్ఞప్తిని ఆలకించి శాంతియుతంగా ఇండో చైనా సమస్యను పరిష్కరించుకొనియుంటే ఎంతో బాగుండేది. కాని సామ్రాజ్యవాదంతోనున్న ఫ్రాన్సు నెహ్రూ విజ్ఞప్తిని తిరస్కరించి కేవలం యుద్ధంద్వారా పరిష్కరించుకోదలచినట్లుంది. కాని ఇండో చైనాలో ఫ్రాన్సు పక్షాన నాటికొక్కడుకూడా లేడు. ఇండో చైనా ప్రజలు అజేయులు. వారిని ఎవరూ అణగద్రొక్కలేరు. ఇప్పటికైనా బుద్ధి కలిగి తమ వలస విధానాన్ని ఫ్రాన్సు వదలుకొనడం విజ్ఞత అనిపించుకొంటుంది. లేనిచో ఇండో చైనా యుద్ధభూమిలో ఫ్రాన్సు సర్వార్థ సంగబలాలు ఎరించిపోక తప్పదు.

## చేనేత వారోత్సవాలు

[3–వ పేజీ తర్వాయి]

చేనేతవారిని నిరుద్యోగులుగా వుంచితే దేశంలో అల్లకల్లోలం తప్పదని, విప్లవంకూడా రావచ్చునని కావున చేనేతవస్త్రాలను అభిమానించి చేనేతవారికి పనికల్పించవలసినదిగా శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఉద్బోధించారు.

కడపటిలోమా. 13 తేది. శ్రీ కోటాల దశరథ రామిరెడ్డిగారి అధ్యక్షతన సభ జరిగింది. సభకు 400 మంది స్త్రీలు, అయిదారు వందలమంది పురుషులు విచ్చేశారు. ఆర్. ఎ. అప్పారావుగారు, శ్రీ నై. రామకృష్ణారెడ్డిగారు చేనేతవారిని సహకారసంఘాలలో చేర్చి కార్యక్రమం సుసంఘటిత పరచవలసిందిగా కోరారు. అధ్యక్షుని తే 7 తేదీ కోటాలంకరణలో చక్కగా అలంకరణ చేసిన ప్లాట్‌ఫారాన్ మీద పేటు సొసైటీకి ప్రథమ బహుమానం, కోవూరు సొసైటీకి రెండేళ్లబహుమాన మందుకొన్నవి.

సభానంతరం సెంట్రల్ ఎక్సైజ్ డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ టి. వి. కృష్ణమూర్తిగారి కుమార్తె కుమారి చంద్రలేఖ భరతనాట్యం చేసింది.

శ్రీ దుమ్ములవల్లి రంగయ్యగారు వందన సమర్పణచేశారు. —మా. వి.

## వెంకటగిరిలో

వెంకటగిరి మహారాజకుమార యాచమనాయన శ్రీమతి డాక్టర్ సరోజిని అధ్యక్షతక్రింద మహిళాసభ జరిగింది. గరల్స్ హైస్కూలు హెడ్మాస్టరు శ్రీమతి త్రిపురసుందరమ్మగారు ఉపన్యసించారు. ఆ రోజు మహిళలు సుమారు రు. 600 ల చేనేత వస్త్రాలనుకొన్నారు.

—మా. వి.

## ఆంధ్రభావతరంగాలు

(మొదటిపేజీ తరువాయి)

స్వాతంత్ర్యం. అట్లా కాకుంటే డిప్యూటీ స్పీకరు ఎన్నిక, జీతాలబిల్లు, హైకోర్టు స్థాపన మున్నగువాటిలో కలిగిన పరాజయాన్నుండి ఎట్లా బయటపడగలిగేవారు? శాసనసభ బలాన్ని గాక, మంత్రివర్గాలు లేదు 'సాహసే లక్ష్మీ' అన్న సిద్ధాంతాన్ని నమ్ముతున్నట్లు విశ్వనాథంగారి ప్రకటన స్పష్టంచేస్తోంది.

★

మద్యనిషేధ రద్దువిషయంలో సంజీవరెడ్డిగారు ఒకమెట్టు తగ్గినట్టు కనబడుతుంది. చట్టాన్ని సవరించుటకు తమకు అభ్యంతరం లేదన్న తరువాతనే రామమూర్తి కమిటీ సూచనలలో కొన్నిటిని అంగీకరించుటకు సిద్ధపడ్డట్లు వారి మాటలవల్ల తెలుస్తున్నది. ప్రొగ్రెసివ్ ఎక్సైజు డిమాండుమీద పడే ఓట్లకో మంత్రివర్గం దిగ్గకలదని వారు ప్రకటించారు.

మద్యనిషేధ రద్దుపులో కతిపక్షాల విషయం అటుంచి, మంత్రివర్గంలో ప్రాముఖ్యముగల సంజీవరెడ్డి, విశ్వనాథంగారి వర్గాలకు ఎడమొగంగా - పెడమొగంగావుండి, తీవ్రమైన విభేదాలలో సతమతమవుతున్నారు. దీనిపై యీ రెండువర్గాలమధ్య మంత్రివర్గంలో జరిగిన సంఘర్షణ, సంజీవరెడ్డిగారు రాజీనామా ఇవ్వాలన్నంతవరకు వచ్చిందంటే అది ఎంత తీవ్రంగావుండేది ఊహించుకోవచ్చు. మద్యనిషేధాన్ని వ్యతిరేకించగలమని ప్రజాపార్టీ అధికారయుతంగా ప్రకటించింది. బడ్జెటు చర్చలలో సెక్కండి స్వతంత్రులు దీనికి వ్యతిరేకంగా కనబడింది. ఇక కమ్యూనిస్టులు, కె. యం. పి., పి. యస్. పి. లు దీనిని ప్రత్యక్షంగా వ్యతిరేకిస్తున్నాయి.

ఇక గాక ఆశ్చర్యపడవలసిన విషయం, కాంగ్రెసులోనే దాదాపు పదిమంది సభ్యులు ఓటింగు సమయములో ముఖం దప్పించికలరని నమ్మకంగా తెలుస్తున్నది. కాని యిప్పటివరకు కాంగ్రెసు తీర్మానాలకు బద్ధులుగా పరిగణింపబడుతున్నవారు యీ విషయములో ప్రభుత్వాన్ని బలపరచవచ్చు.

ఈ పరిస్థితుల్లో సంజీవరెడ్డిగారు ఆరింటి వల్లు ప్రతిపట్ల మెజారిటీతో విజయం గాక పది ఓట్ల తేడాతో పరాజయం వుంటుందని సర్వసాధారణంగా అందరూ వూహిస్తున్నారు.

బడ్జెటు మీదమాదు ఓడిపోతే, తప్పక రాజీనామా చేయవలసి వుంటుంది కాబట్టి, రాజీనామా చేయకుండా తమ ఆశయాన్ని నెగ్గించుకొనుటకు విశ్వనాథం వర్గం ప్రయత్నం చేస్తుందని, దీనిపై ఓటింగుకుముందు తనపై విశ్వాసం ప్రకటించవలసి ప్రకాశంగారు శాసనసభను కోరగలరని, ఆ తర్వాత దీనిని ప్రతిపాదించగలరని అంటున్నారు. శాసనసభ్యుల బలహీనత యెంత వరకేత్తున్నదో చూడండి!

## ప్రకటన

### నెల్లూరు మునిసిపాలిటీ

జత్తిజాము బస్‌స్టాండులో కట్టబడిన కొత్త కాఫీహోటల్ 1-4-54 నుండి మూడు సంవత్సరములకు తే 31-3-54 దీ సాయంకాలము 4 గంటలకు మునిసిపల్ ఆఫీసులో వేలము వేయబడును. వరకులు లోగడ అన్ని వేలములకు చేసిన వరకుతే గ్యారంటీ ధరావత్తు రూ. 200—0—0 లు.

—సి. అప్పిరెడ్డి,
కమిషనరు.






Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press. 170,Thipparajuvari St. Nellore.